నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగుళాంబ గద్వాల వనపర్తి

ఆదివారం 3 డిసెంబర్ 2023 SUNDAY, DECEMBER 3, 2023 | JOGULAMBA GADWAL WANAPARTHY | పేజీలు PAGES : 8





మహబూబ్‌నగర్ జిల్లాలో కౌంటింగ్ జరగనున్న పీయూ

- మరికొన్ని గంటల్లో ఉత్కంఠకు తెర
- ఓట్ల లెక్కింపునకు అధికారుల ఏర్పాట్లు
- గెలుపు గుర్రాలపై కొనసాగుతున్న బెట్టింగ్‌లు
- మధ్యాహ్నానికల్లా ఫలితాలు వెల్లడయ్యే అవకాశం
- నారాయణపేట నుంచే తొలి రిజల్ట్
- ఒక్కో సెగ్మెంట్‌లో 14 రౌండ్ల కౌంటింగ్
- విజయావకాశాలపై గులాబీదళం ధీమా..


సెంటర్ స్ప్రెడ్‌లో..





గద్వాల పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసిన టేబుళ్లు

# టిక్.. టిక్.. టిక్..

## నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం ఆదివారం తేలనున్నది. మరికొన్ని గంటల్లో ఉత్కంఠకు తెరపడనున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానుండగా.. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. ఆ తర్వాత ఒక్కో నియోజకవర్గంలో 14 రౌండ్లపాటు కౌంటింగ్ ఉండనున్నది. నారాయణపేట సెగ్మెంట్‌లో కేవలం ఏడుగురు అభ్యర్థులు మాత్రమే పోటీ చేయగా.. అక్కడి నుంచే తొలి ఫలితం వెలువడే అవకాశం ఉన్నది. గద్వాల, కల్వకుర్తి ఫలితాలు ఆలస్యంగా తెలియనున్నట్లు సమాచారం. ఎన్నికల కౌంటింగ్ జరిగే మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేట జిల్లా కేంద్రాల్లో 144 సెక్షన్ అమల్లో ఉండనున్నది. 12 సెగ్మెంట్లలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో కలిపి 173 మంది పోటీ చేశారు. కొన్ని చోట్ల త్రిముఖ పోటీ నెలకొనగా.. మరికొన్ని చోట్ల ముఖాముఖి పోటీ ఉన్నది. అయితే, చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపుపై జోరుగా బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. గులాబీ శ్రేణులు మాత్రం విజయం తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

*- మహబూబ్‌నగర్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

### ఓట్ల లెక్కింపు కేంద్రాలు, సెగ్మెంట్లు

| జిల్లా | కౌంటింగ్ కేంద్రం | నియోజకవర్గం |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | పాలమూరు యూనివర్సిటీ | మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర |
| నారాయణపేట | దత్త బీఈడీ కళాశాల | మక్తల్, నారాయణపేట |
| జోగుళాంబ గద్వాల | పాలిటెక్నిక్ కళాశాల | గద్వాల, అలంపూర్ |
| వనపర్తి | చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు | వనపర్తి |
| నాగర్‌కర్నూల్ | అగ్రికల్చర్ కళాశాల | నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ |
| రంగారెడ్డి | సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాల (ఇబ్రహీంపట్నం) | కల్వకుర్తి |

- ప్రాజెక్టుల ద్వారా పుష్కలంగా సాగునీరు
- నాడు 97,186 ఎకరాల్లో, నేడు 2,84,686 ఎకరాల్లో పంటలు
- 'గట్టు' పూర్తయితే మరో 33 వేల ఎకరాల్లో..
- గద్వాల జిల్లాలో పెరిగిన సాగు విస్తీర్ణం
- రెండు సీజన్లు కలిపి 5,56,335 ఎకరాల్లో..
- స్వరాష్ట్రంలో సస్యశ్యామలమైన నడిగడ్డ

# నీళ్లు నిండుగ.. ఎవుసం పండుగ

నీళ్లు నిండుగా ఉండడంతో ఎవుసం పండుగలా సాగుతున్నది. జోగుళాంబ గద్వాల జిల్లాలో ప్రాజెక్టుల నుంచి సాగునీరు పుష్కలంగా అందుతున్నది. పక్కనే కృష్ణ, తుంగభద్ర పారుతున్నా సమైక్య పాలనలో నీటికి నోచుకోని చోట.. నేడు ఎటుచూసినా సాగునీరే దర్శనమిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో నడిగడ్డ ప్రజలకు నీటి గోస తప్పింది. సీఎం కేసీఆర్ ప్రయత్నాలన్నీ సఫలం కావడంతో నడిగడ్డ పచ్చని పైర్లతో కళకళలాడుతున్నది. నెట్టెంపాడ్ ద్వారా 20 వేల ఎకరాలకు నీరందించాలని గత పాలకులు డిజైన్ చేయగా.. స్వరాష్ట్రంలో 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. గతంలో జిల్లాలో 97,186 ఎకరాలకు సాగునీరందగా.. ప్రస్తుతం అదనంగా 1,87,500 (మొత్తం కలిపి 2,84,686) ఎకరాల్లో పంటలు పండుతున్నాయి. దీంతో రెండు సీజన్లు కలిపి 2022-23లో 5,56,335 ఎకరాలు సాగయ్యాయి. దీంతో రైతన్నలు సంబురంగా ఉన్నారు.

- గద్వాల, డిసెంబర్ 2


సెంటర్ స్ప్రెడ్‌లో..




ర్యాలంపాడు కెనాల్ కింద పారుతున్న సాగునీటితో కళకళలాడుతున్న పంటపొలాలు (ఫైల్)